నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | జూన్ 23. 2024 | www.navatelangana.com

బాలానగర్‌లో మోస్తరు వర్షం

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షం పడింది గత కొంత కాలం నుంచి ఎండలకు మండిపోతున్న పైర్లకు జీవనం పోసినట్లు అయిందని రైతులు అన్నారు. ఇప్పటివరకు చెరువులకు గుంటలకు ఒక చుక్క నీరు కూడా చేరుకోలేదు కేవలం తుంపూర్ వర్షం తోనే కాలం గడుస్తుంది కొంతమంది రైతులు విత్తనాలు సాగు చేసినప్పటికీ మరికొంతమంది రైతులు ఇంతవరకు



విత్తనాలు సాగు చేయలేదు ప్రతిరోజు ఆకాశం వైపు వర్షం కోసం రైతన్నలు ఎదురుచూస్తున్నారు.

నీటిని తొలగింపు

- నవతెలంగాణ వార్త కు స్పందన.
- స్పందించిన అధికారులు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెనికి భాగంలో అండర్ డ్రైనేజీ లీక్తైంది. మురుగు నీరు అంత కాలనీలకు రావటంతో ఈగలకు దోమలకు తట్టుకోలేక దాసులు గౌడ్ అనే ఇంట్లోకి నీరు ప్రవేశించడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం నవతెలంగాణ విలేకరికి చూయించగా స్పంది ంచిన విలేకరి వార్త ప్రచురించడంతో ఎంపీడీవో శరత్ చంద్ర బాబు ఆదేశాల మేరకు శనివారం గ్రామ కార్యదర్శి జగన్ నాయక్. కారోబార్ ఎండి అత్తర్ పంచాయితీ కార్మికులు నీటిని తొలగించి శుభ్రం చేయించడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.



కలెక్టరుకు హైకోర్టు న్యాయవాది శుభాకాంక్షలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం కొత్త జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయిని కలిసి పుష్పగుచ్ఛం అందచేసి హైకోర్టు న్యాయవాది రాసూరి శివప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తులలో సవరణలు చేయాలనుకున్న దరఖాస్తు దారులు ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా చేసు కోవాలనిజిల్లా కలెక్టర్‌బి.విజయేందిర బోయి తెలిపారు.శనివారం నుంచి ఈ సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని ఆమె వెల్లడి ంచింది. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి ఎంపిడిఓ కార్యాల యాల్లో, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గృహ జ్యోతి,మహ లక్ష్మి పథకాలకు సంబం ధించి ఆధార్‌కార్డు,రేషన్ కార్డు,గ్యాస్‌సిలిండర్ వివరాలు రసీదు, విద్యుత్ బిల్లు సమర్పించి ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ప్రజా పాలన దరఖాస్తులలో సవరణ చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

భవన నిర్మాణ మిల్లర్స్ కు పనులు కల్పించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లాలో నిర్మాణరంగం పై ఆధారపడి పని చేస్తున్న భవన నిర్మాణ మిల్లర్స్ కార్మికులకు పని కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు శనివారం జిల్లా భవన నిర్మాణ మిల్లర్స్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బుచ్చిబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్దగాలన్న మాట్లాడుతూ నిర్మాణ రంగంలో భాగమైన మిల్లర్స్ కార్మికులకు పనులు దొరకడం లేదని, రెడ్మి డ్ కాంక్రీట్ యంత్రాలు వచ్చిన తర్వాత చిన్న మిల్లర్స్ కు చెత్తు కాంక్రీట్ పనులు దొరకడం లేదని, మరోవైపు సిమెంటు, స్టీలు ,ఇటుక, పెయింట్, రాయి తదితర నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరగడం తో ఉపాధి లభించడం లేదన్నారు. నిర్మాణాలు ఆగిపోవడం వల్ల చిన్న మిల్లర్స్ పనులు కోల్పోయి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిల్లర్లకు పనులు కల్పించి ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ నిర్మాణ పనులన్నింటిలోనూ చెత్తు మిల్లర్లకు పనులు ఇచ్చి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం నూతన కమిటీ ఏర్పడింది బిల్డింగ్ మిల్లర్స్ వర్కర్స్ యూనియన్‌గా పేరు నామ కరణం చేశారు.అధ్యక్షులుగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బుచ్చిబాబు,ఉపాధ్యక్షులుగా ఏ.రాజు ,ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా శ్రీను, సోమన్న కోశాధికారిగా పాతూరు శేఖర్, కార్యవర్గ సభ్యులుగా చెన్నయ్య, రామాంజనేయులు, కృష్ణయ్య ,మణికొండ వెంకటయ్య, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బొగ్గు గనులను ప్రైవేటీకరించరాదు : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే తమ నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ సిఐటియు జిల్లా కోశాధికారి బొల్లె చంద్రకాంత్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి ప్రాంతంలో కేటాయించాల్సిన బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వము ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నదని వారు అన్నారు. బొగ్గు గనులను బహిరంగ వేలం పేరుతో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కట్టే పెట్టే ప్రయత్నం చేస్తున్నదని సహజ వనరులను కార్పోరేట్ లాభాల కోసం కట్టబెట్టే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని వెంటనే ఈ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అనుగుణంగా ఉండే 44 కార్మిక చట్టాలను నాలుగు కోడు లుగా విభజించి ప్రయత్నం చేసిందని అన్నారు. కార్మికులు రోజంతా కష్టపడి రెక్కలు విచ్చుకొని పనిచేసిన కేవలము 156 రూపాయలు సరిపోతుందని అనడం బిజెపికి ప్రధాన మంత్రికి అనడాన్ని సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి మాత్రము కోట్ల రూపాయల షటుట్లు వేసుకుని దేశం మొత్తంగా తిరుగుతూ ఉంటే కార్మికులు మాత్రమే కేవలం 126 రూపాయలు సరిపోతుందని సిగ్గుచేటు అని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఎక్కువ ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చిన్న కృష్ణ, యాదమ్మ శివరాజు ఆండాలు ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 1 నుంచి దర్గా ఉర్సు వేడుకలు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లా కేంద్రం ఎర్రకుంట సమీపంలోని బాదెషా బౌలి దగ్గర గల హజ్రత్ బర్హానే బాదెషా రహమతుల్లా అలై దర్గా 254వ ఉర్సు ఉత్సవాలు వచ్చేనెల 1 నుంచి ప్రారంభం కానున్నాయని దర్గా ముతవల్లి డాక్టర్ గయాజ్ పాషా ఖాద్రీ హకం షర్ఫీ తెలిపారు. ఉర్సు ఉత్సవాల పోస్టర్లను శనివారం దర్గా ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీన రాత్రి 9 గంటలకు దర్గాలో ఫైజానే అవులియా ధార్మిక సదస్సు ఉంటుందని, పలువురు మత పెద్దలు పాల్గొని ధార్మిక సందేశాలు ఇస్తారని, అర్ధరాత్రి ఒంటిగంటకు గుస్లెషరీఫ్ (జలాభిషేకం) నిర్వహిస్తామని తెలిపారు. దర్గా ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన గంథోత్సవాన్ని ఈనెల 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మౌలానా మోహ్ సిన్ పాషా ఖాద్రీ, వారిస్ పాషా, జహంగీర్ పాషా ఖాద్రీ, జుబైర్ అలీ, అసిఫ్ అలీ, మొహమ్మద్ అజీజ్ మాదూం, సైఫ్, సమద్ షర్ఫీ తదితరులు పాల్గొన్నారు.

వన్యమృగాలతో గెలిచాం...
మానవ మృగాలతో ఓడుతున్నాం

- చరిత్రలో మిగిలిపోనున్న ఆదివాసీలు
- అదరణ లేక అంతరించి పోతున్న నల్లమల ఆదివాసీలు...
- నల్లమల చెంచులకు రక్షణ కరువు
- ఆదివాసీ చెంచులకు రక్షణ కల్పించాలి: రాజకీయ పార్టీల నాయకులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కోట్లాది రూపాయలు అడువుల సంరక్షణ కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు అడువలనే నమ్ముకుని బతుకులు వెల్లదీస్తున్న చెంచులను విస్మరించడం దుర్మార్గం. మాబతుకులను బాగు చేయడానికి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకున్నా... పర్వాలేదు కాని మా ప్రాణాలను కాపాడటానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో 130 చెంచు పెంటలు,గుడాలున్నాయి. అందులో సార్లపల్లి కుడి చింతలబైలు, వటవర్లపల్లి,కొల్లంపెంట,కొమ్మనపెంట, పర్వాబాద్, మల్లాపూర్, రాయలేటిపెంట, గీషగండి, బాపన్‌పాడు, పల్లార్‌పెంటలు ప్రధాన ంగా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ ఐటీడీఏ పరిధిలో 8 మండలాలు, 48 గ్రామ పంచా యితీలు 130 చెంచుపెంటలు, గుడాలు కలిపి 7000ల మంది చెంచు కుటుంబాలు నివసిస్తున్నారు. 12 ఏళ్ల క్రితం ఈ సంఖ్య 15 వేలకు పైగా ఉండే చెంచులు సగానికి పైగా తగ్గింది. ప్రభుత్వాలు నిరాధరణ, పెత్తందారుల గుత్తాధిపత్యానికి చెంచు కుటుంబాలు బలైతున్న ఉదంతాలు ఎన్నో ఉన్నా వెలుగులోకి రానివ్వడం



లేదు. ఆ కారణంగానే ఏటేటా చెంచు కుటుంబాల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వస్తోంది. ఈవిషయమై ప్రభుత్వాలు శాస్త్రీయ అధ్యయనాలు చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెంచు జాతి మనుగడను కాపాడేందుకు ప్రయత్నం చేయాలని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

• ఆదివాసీ చెంచులకు రక్షణ కల్పిస్తాం...



నల్లమల చెంచుల బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటాం.వారి పిల్లలను ప్రభుత్వమే చదివించేలా ఏర్పాట్లు చేస్తాం. చెంచులపై ఎవరైనా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాం.

జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖమంత్రి

ఈశ్వరమ్మ కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని రకాలుగా ఆదుకోవాలి



నల్లమల చెంచులు ఇప్పటికే అన్ని రకాలుగా అబద్రతలో ఉన్నారు. ఒక వైపు పాలకులు మరోవైపు మైదాన ప్రాంత నాయకులు చెంచులను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. మొలచింతలపల్లి ఈశ్వరమ్మపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలి.

వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

క్రూర మృగాలతో నిత్యం జీవితాలను ఫనంగా పెట్టి కుటుంభాలను నెట్టుకోస్తున్న చెంచుల పరిస్థితులు దయనీయంగా మారాయి. వేల కిలోమీటర్లు విస్తారంగ ఉన్న నల్లమల అడవుల్లోని చెంచులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామ చెంచు మహిళపై దాడి చేసిన ఘటన యావత్ తెలంగాణను కలిచి వేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వు టైగర్ ప్రాజెక్టు పేర పులులను రక్షించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ చెంచుల రక్షణ విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందనే విమర్శలు వినబడుతున్నాయి.

చెంచులకు రక్షణ కల్పించాలి



నల్లమల చెంచుల బతుకులు దయనీయంగా ఉన్నాయి.మైదాన ప్రాంత వాసుల దాడులతో వారికి బద్రత లేకుండా పోయింది.తెలంగాణ ప్రభుత్వం మాట లతో సరిపెట్ట కుండా బరోసా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా చెంచు మహిళ ఈశ్వరమ్మకు నాణ్యమైన వైద్యం అందించాలి. వారికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలి

వార్ల వెంకయ్య సీపీఐ రాష్ట్ర కమిటి సభ్యులు

అధికార పార్టీ చనువ వల్లనే చెంచులపై దాడులు



పోలీసుల వైఫల్యం అధికారుల చలువ వల్లనే ఇలా జరుగుతున్నాయి.ఇప్పటికే కొల్లాపూర్‌లో వరుసగా హత్యలు కొనసాగుతున్నాయి.తాజాగా చెంచు మహిళపై పైశాచిక దాడి అమానవీయం.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుండే దాడులు హత్యలు పెరిగిపోతున్నాయి. బాదిత ఈశ్వరమ్మ పై దాడులు చేసిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్టు కింద కేసు నమోదు చేసి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి.

పృథ్విరాజ్, బీఎస్పీ జిల్లా నాయకులు

బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి



సభ్య సమాజం తలదించుకునేలా మానవ మృగాలు వ్యవహరించారు. ఆమె కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. వారి పిల్లలకు ప్రభుత్వం ఉచిత విద్యనందించాలి. బాధిత ఈశ్వరమ్మకు పూర్తి స్థాయిలో నాణ్యమైన వైద్యం అందించాలి. లేనిచో బీజేపీ తరపున ఆందోళనకు వెనకాడం.

జక్క రఘునందన్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు

నీట్ పరిక్ష మళ్లీ నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ ,ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాలు
- ఎన్‌టీఏను రద్దు చేయాలి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల మనోగతాన్ని అర్థం చేసుకొని ఎన్‌టిఎను రద్దు చేయడమే గాక, బాద్యులను తప్పించి తిరిగి పరీక్ష నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి నుండి తెలంగాణ చౌరస్తా వరకు వందలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కమ్మరి ప్రశాంత్,భరత్, విద్యార్థి సంఘాల నాయకులు అవేశ్, రమేష్, లక్ష్మణ్, రాజు సీతారాం, మాట్లాడారు.జూన్23న నీట్ ఫలితాలు వస్తాయని చెప్పడం సరికాదని అసలు పేపరు లీకేజీపే విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి వారికి మళ్లీ రిఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలను పక్కదారి పట్టించడమే అన్నారు. ఇలా



చేయడం వల్ల నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందర గోళంగా ఏర్పడుతుందని వారు ఆందోళన చేశారు. నీట్‌పై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షకంటే ముందు రోజు బీహార్‌లో పేపరు లీకేజీ విషయంలో అరెస్టు చేశారని హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబరు కల్గిన ఎనిమింది విద్యార్థులకు టాప్ మార్కులు వచ్చాయని గుర్తు చేశారు. రాజస్తాన్, గుజరాత్‌లో సైతం ఇటువంటి అంశాలు ముందుకు వచ్చాయని వారన్నారు. వాటిపై విచారణ జరపకుండా గ్రేస్ మార్కులు రద్దు రీఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలను విస్మరించడమే అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మాత్రమే లీకేజీలు కావడం వారి నీచపాలనకు నిదర్శనమన్నారు.వాటిపై తక్షణమే విచారణ జరిగి సుప్రీంకోర్టు నేత్రుత్వంలో విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. రీ ఎగ్జామ్ నిర్వహించి, ఎన్‌టిఎను రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.బీహార్ రాష్ట్రం పాట్నాలో 13 మందిని అరెస్టు చేశారని గుర్తుచేశారు.హర్యానాలో సైతం అనేక అవకతవకలు జరిగాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రంలో నందు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ- జడ్చర్ల

మేకల మంద వద్ద నిద్రిస్తున్న వ్యక్తి దారుణ హత్య కు గురైన ఘటన జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంది. ఈ ఘటన జడ్చర్ల మున్సిపాలిటీ లో కలకలం రేపింది. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధి లోని తొమ్మిదో వార్డు రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన ఆంజనేయులు వయస్సు 42 రోజువారి లాగ తనకున్న మేకలను మెపుకొని తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈ క్రమం లోనే శుక్రవారం రాత్రి తన ఇంటి సమీపంలోనే వున్న మేకల మంద వద్ద నిద్రించడానికి వెళ్ళాడు. ఆంజనేయులు శనివారం ఉదయం ఎంతకి ఇంటికి రాకపోవడంతో ఆంజనేయులు చిన్న కుమారుడు మేకల మంద వద్దకి వెళ్లి చూడగా ఆంజనేయులు విగతాజీవిగా పడి ఉన్నాడు ఈ విషయాన్ని ఆంజనేయులు చిన్న కుమారుడు గ్రామస్తులకు తెలిపాడు వెంటనే గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆంజనేయులు దగ్గరికి వెళ్లి చూడగా ఆంజనేయులుని ఎవరో గుర్తుతెలియని దుండగులు మెడ కోసి దారుణంగా హత్య చేశారని గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పట్టణ సీఐ ఆదిరెడ్డి ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించగా మద్యం సీసాల తో పాటు మద్యం సేవించిన గ్లాసులు కారంపొడి ని గుర్తించారు. వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వగా వెంటనే క్లూస్ టీం వచ్చి ఆధారాలను సేకరించింది. పోలీస్ జాగిలంతో ఆధారాల గురించి అన్వేషించారు వెంటనే ఘటనా స్థలానికి డీఎస్పీ వెంకటేశ్వర్లు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి మృతుని కుటుంబ సభ్యులను విచారించారు. ఘటనపై డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఆంజనేయుల్ని ఎవరో గుర్తుతెలియని దుండగులు పదునైన ఆయుధంతో మెడ కోసి హత్య చేశారని రెండు మూడు రోజుల్లోనే నిందితులను పట్టుకుంటా మని హామీ ఇచ్చారు. ఆంజనేయులు హత్యను తెలిసిన వారు చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి కి తరలించారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, రైతులకు అందించాలి

నవ తెలంగాణ.. మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని టిఎఫ్టియు ఆఫీసులో విలేకరులతో మాట్లాడినారు. జిల్లాలో వివిధ నియోజకవర్గ, మండల కేంద్రాలలో వివిధ షాపుల ద్వారా అన్ని పంటల నకిలీ విత్తనాలను రైతులకు సరఫరా చేసేందుకు నకిలీ కంపెనీల ద్వారా సరఫరా చేస్తున్నారని వారు ఆరోపించారు. జిల్లా అధికారులు నకిలీ విత్తనాలను గుర్తించి వాటిని సరఫరా చేస్తున్న నకిలీ కంపెనీల లైసెన్స్ రద్దు చేసి సరఫరా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూ ముల సమస్య లు అధికంగా ఉన్నాయి. నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం చిన్నపొర్ల గ్రామంలో గతం వారం రోజుల క్రితం భూమి సమస్యతో అన్నదమ్ముల మధ్య ఘర్షణ జరిగి తీవ్రంగా కట్టెలతో దాడి చేయడంతో ఒక అమాయక రైతు చనిపోయిన విషయం గుర్తు చేశారు. భూమి సమస్యనే. కొత్త ప్రభుత్వం ధరణి పోర్టల్ ను రద్దు చేసి భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. 2006 అడవి హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి పోడు రైతాంగానికి హక్కు పత్రాలను ఇవ్వాలని నూతన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామారం వెంకటయ్య, ఖాజా, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్‌లో 'ఆధునిక విద్య'

- జాతీయ రహదారిపై జడ్చర్లలో ఆధునిక విద్య అందుబాటులోకి
- యోగ, ఆధ్యాత్మిక చింతనతో సాంప్రదాయాలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

శ్రీ...స్వామి నారాయణ గురుకుల్ జడ్చర్లలో ఆధునిక వసతులతో ఏర్పాటు చేశారు.ఇక్కడ చదవడం అంటే మన సంస్కృతిని మనం గుర్తు చేసుకోవడమే. యోగ,ఆధ్యాత్మిక చింతన, పరోపకారం వంటివి వంటికి పట్టుకుంటాయి. మనిషిమీద మనిషి దాశ్టికం చేస్తున్న సమాజంలో విలువలతో కూడిన విద్య లభించడం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఇక్కడి గురుకుల స్వామిజీలు చెబుతున్నారు.హైందవ సాంప్రదాయలతో అక్కడి విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతిని నేర్చుకుంటారు.జడ్చర్ల సమీప ప్రాంత ప్రజలు ఔత్సాహికులు ఇక్కడ ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయంలో చదవి ఉత్తమ భారతీ యుడిగా ఎదగాలని అక్కడి ఆధ్యాత్మిక గురువులు కోరు తున్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు ఒకర కమైన శక్తి ఉంటుంది. వీరి బోధనలు విన్న విద్యా ర్థులు వినూత్నమైన బోధన ద్వారా ప్రత్యమ్నాయ విధానాలపైకి పట్టు ఉంటుందని ఈ ప్రాంత ప్రజల నమ్మకం.పూర్తిస్థాయి విజ్ఞాన వంతులుగా ఎదిగి సామాజసేవలకులుగా మారాలని వీరు కోరుకుంటారు.జడ్చర్లలో ఏర్పాటు చేసిన ఉన్నత పాఠశాల 16 ఎకరాలలో ఉంటుంది. ఇక్కడ ఆట మైదానమే గాక మౌలిక వసతులు ఏర్పాటు ద్వారా పిల్లలకు ఎటువంటి అసౌకర్యాలు లేవు. ఇటువంటి పాఠశాలలు మన దేశంలో 8 రాష్ట్రాలలో ఉంటుంది. రాష్ట్రం ఏదైనా.. శిక్షణ



మాత్రం కఠోరంగా ఉంటుంది. ఆకుపచ్చని చెట్ల మధ్య ఆకృతిదాల్చిన శిల్పాలు మనకు దర్శనమిస్తాయి. ఇక్కడ 1168 మంది విద్యారులు చదువుతున్నారు.ఈ క్యాంపస్‌లో నిశ్శబ్దం వాతావరణం చోటు చేసుకుంటుంది.ఇక్కడ వసతులు సైతం అలాగే ఉన్నాయి. విద్యార్థులకు హాస్టల్ వసతి సైతం ఉంటుంది. ఇక్కడే విద్యార్థులు ఉండటం వల్ల వారి చదువుతో పాటు వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకునేందుకు వీలు కల్గుతోంది. వీరి రక్షణ ఏర్పాట్లతో పాటు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూసుకుంటాం.ఇంటి దగ్గర ఉన్నట్లుగానే ఇక్కడ అన్ని వసతులుంటాయి. రాత్రి వేళలో నిద్రించడానికి దుప్పట్లు, డార్మెట్ సౌకర్యం ఆధునిక పద్దతుల్లో ఉంటుంది. తాగునీటి కోసం ఇక్కడ మినరల్ వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశాం.కాలుష్య రహిత నీటి వల్ల పిల్లలకు ఎటువంటి వ్యాధులు సోకవు.విద్యుత్‌లేని సమయంలో వెలుతురు కోసం సోలార్ ప్లాంటు ఏర్పాట చేయడం జరిగింది. వర్షాకాలం, చలికాలంలో ఎటువంటి వైరస్ సోకకుండా జాగ్రతలు తీసుకుంటాం. ఇక్కడ వైద్య పరీక్షలు సైతం చేయిస్తాం. ఉదయం ఐదున్న ప్రాంతంలో పూజ చేయిస్తాం. అనంతర ప్రార్థన వంటి కార్యక్రమాలు ఉంటాయి. వారంలో ఒకసారి బ్రహ్మ విద్యపై దృష్టి సారించేలా చేస్తాం. ఉత్తేజాన్ని ఇచ్చే ప్రార్థన చేయిస్తాం.ప్రతి విద్యార్థిమీద ప్రత్యేక దృష్టి పెడతాం. హోంవర్క్‌ను సైతం ఉపా ధ్యాయుల పర్యవేక్షణలో జరుగుతుంది. పోటీ పరీక్షలైన జెఈఈ, నీట్ వంటి పరీక్షలకు సమాయతం చేస్తాం. ప్రతివారం పరీక్ష ఉంటుంది. ఆవారంలో జరిగిన పాఠ్యాంశాలపై రివ్యూ ఉంటుంది. ప్రతిరోజు ఆటలుంటాయి. పెన్సిల్స్‌నోట్స్, పాఠ్యపుస్తకాలు, బట్టలు, షూస్‌వంటివి మాదగ్గరే లభిస్తాయి. తల్లిదండ్రులతో మాట్లాడ టానికి టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటు చేశాం.లోకల్ నాన్‌లోకల్ విద్యార్థుల కోసం బట్టలు ఉతకడం కోసం వసతి ఏర్పాట్లు ఉన్నాయి. ఇలాంటి మల్టిపర్పస్‌తో ఉన్న స్వామి నారాయణ గురుకుల బోధనలతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరుతున్నాం.



నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com

నూతన కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ పెబ్బేరు



వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభి ని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ప్రత్యేకంగా తన ఛాంబర్ కు తీసుకు వెళ్లి కలెక్టర్ కి పరిచయం చేయించారు. అందుకు నేతలు శాలువా, పూల బుకే తో వనపర్తి నూతన బాధ్యతలు తీసుకున్నందుకు కలెక్టరుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,మండల ఉపధ్యక్షులు వీరాస్వామి నాయుడు,కోటేశ్వర్ గౌడ్,రాము తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు సమస్యలు పరిష్కరించాలని మంత్రి,ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణ సమస్యలు పరిష్కరించాలని పురపాలకవర్గం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వంలో పెబ్బేరు-వనపర్తి అనుసంధానం చేసే రోడ్డు వెడల్పు చేసి డ్రైనేజీలు నిర్మిం చుట కొరకు 2 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో టెండర్ వేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు అగ్రిమెంట్ కావడం లేదు అలాగే రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం అందించిన డబల్ బెడ్ రూములను పక్షికంగా ఇల్లు కోల్పోయిన వారికి ప్లాట్లను వారికి అందించాలన్నారు. శాసనసభ ఎన్నికల్లో సంత విషయంలో ఎమ్మెల్యే చేసినటువంటి వాగ్దానాలను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి,ఎమ్మెల్యేని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు కోరారు.

బొగ్గు గనుల వేలంపాట ఆపాలి :సీఐటీయూ



నవతెలంగాణ- వనపర్తి రూరల్

బొగ్గు గనుల పదవ వేలంపాట ఆపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్లో బస్టాండ్ రోడ్లో నిరసన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో 500 బొగ్గు గనులు ఉండగా ఇప్పటికే 3 బొగ్గు గనులను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు చౌకగా కట్టబెట్టారని నేడు 67 బొగ్గు గనులను వేలం పాట ద్వారా ప్రైవేటు కార్పొరేటు గుత్త పెట్టుబడిదారులకు వేలం పాట ద్వారా అప్పగించేందుకు సిద్ధమయ్యారని దీన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. గనులను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి పదో విడత వేలం ప్రక్రియ మొదలు పెట్టారని రాష్ట్రానికి చెందిన కిషన్ రెడ్డి గనుల శాఖ పదవి చేపట్టగానే తెలంగాణకు తీరని అన్యాయం చేయబోతున్నారని వారు విమర్శించారు. తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కూడా వేలం వేయడం శోచనీయమని వారన్నారు. ఈ బొగ్గు బ్లాక్ లను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.రాబోయే కాలంలో కార్మిక సంఘాలు అన్ని అనుబంధలతో నిమిత్తం లేకుండా కలిసి రావాలని ప్రజలు ఈ ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకునేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు హమాలీ సంఘం చూపుదుబండ్ల కార్మిక సంఘం కార్మికులు నాయకులు రాములు, శాంతన్న, గోవిందు, సూరి సాయిలు, యాదగిరి, బాలస్వామి,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి: ఏఐటీయూసీ

నవతెలంగాణ- ఆత్మకూర్

గత కొన్ని నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి .పి.సురేష్ డిమాండ్ చేశారు. జీతాలు లేక అవస్థలో ఆసుపత్రి కార్మికులు,జాడ లేని ఏజెన్సీ కాంట్రాక్టర్. శనివారంఆత్మకూరు సి హెచ్ సి ఎదుట ఆసుపత్రి కార్మికుల నిరసన, వైద్య అధికారి డాక్టర్ వంశీ కి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్,ఆస్పత్రి బ్రాంచ్ యూనియన్ నేతలు కార్మికులు సత్తార్, బాలరాజ్, మోహినిద్దీన్, పార్వతమ్మ,చెన్నమ్మ, నాగమ్మ,బాలకిష్టమ్మ, శైలజా, అరుణ్ పాల్గొన్నారు.

ముగిసిన బడిబాట

నవతెలంగాణ -ఆత్మకూరు.

ఆత్మకూరు మండల పరిధిలోని 2024-25 విద్యా సంవత్సరానికి గాను జూన్ 6 నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమం ఈనెల 19న ముగిసింది. ఆత్మకూరు మండల పరిధిలో 19 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొదటి తరగతి నందు 137 గురు విద్యార్థులు పాఠశాలలో ప్రవేశం పొందినట్లు మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ తెలిపారు. బడిబాట ముఖ్య ఉద్దేశం సమీప ఆవాస ప్రాంతాలలోని బడి ఈడు పిల్లలు, బడి చేరడానికి వయసు గల పిల్లలను బడిలో చేర్పించడమన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి అవగాహన కల్పించడమన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలను శుభ్రం చేయడం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేయడం వాటి కార్యక్రమాలు చేశారు.

రెండు బైకులు ఢీ ఇరువురికి గాయాలు.,

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని కతే పల్లి గ్రామ శివారులో రెండు బైకులు ఢీకొని ఇరువురికి గ్రామాలు తగిలిన సంఘటన చోటు చేసుకున్నది.ఈ సంఘటన వివరాలు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇరువురి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కతే పల్లి గ్రామ శివారులోని చెరువు కట్ట దగ్గర ఇరువురు బైకులు ఎదురు ఎదురుగా వచ్చి ఢీకొనడం జరిగిందన్నారు.వీటిలో తూపల్లి గ్రామానికి చెందిన జగదీష్, కత్తెపల్లి గ్రామానికి చెందిన కురుమూర్తి కి గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు పేర్కొన్నారు. వీరిలో జగదీష్ కు ఎడమ కాలుకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తీసుకు వెళుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రుణమాఫీ ప్రకటనపై కాంగ్రెస్ సంబరాలు.

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం రుణమాఫీపై హామీ అమలుపై ప్రకటన చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తులసిరాజు,నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

అమరచింత: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినందుల గాను శనివారం అమరచింత మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు విష్ణు యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జయప్రకాష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్, నాయకులు శ్రీధర్, కమలాకర్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, దుబాయ్ మైనద్దీన్, బుచ్చిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నిందించడమేనా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చేది ఉందా

నవతెలంగాణ- వనపర్తి రూరల్

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చేది ఉందా నిత్యం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని నిందించడమే పనిగా పెట్టుకుంటారా అని జిల్లా బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో పూర్తి అవగాహనతో భవిష్యత్తు తరాలకు అభివృద్ధితో అందించిన ఘనత నిరంజన్ రెడ్డిదని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి నీ ధ్యాసగా పనిచేసి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు, రోడ్ల విస్తరణ, చెరువుల మరమ్మత్తులు, జిల్లా కేంద్రం, మెడికల్, జేఎన్టీయూ, టౌన్ హాల్, మార్కెట్ యార్డ్, సమీకృత మార్కెట్ యార్డు, ఏదుల రిజర్వాయర్ వంటి శాశ్వత పనులు చేపట్టి నిరంజన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అవినీతి జరిగితే చెప్పడం ఎందుకు వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలి గానీ ప్రజలను మభ్య పెట్టడానికి రోజుకు ప్రకటన చేస్తూ మీ చేతకానితనంతో ప్రజలలో చులకన కావద్దని ఆయన అన్నారు

విద్య, వైద్య, విద్యుత్ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష



నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారులను ఉపయోగించుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లు విద్య వైద్య విద్యుత్ నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు విధులకు సమయానికి హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయుల హాజరు పై జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు సకాలంలో పంపిణీ చేయాలని నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని వారు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద ఎంపికైన అన్ని పాఠశాలల్లో పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు ఇంజనీరింగ్ అధికారులకు వారు ఆదేశించారు జిల్లాలో పెండింగ్లో ఉన్న సబ్‌స్టేషన్ల పై మంత్రి ఆరా తీశారు. 2017 18 లో శాంక్షన్ పూర్తీ అయి నేటికి ప్రారంభానికి నోచుకోకపోవడానికి గల కారణాలపై అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ అభ్యంతరాల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నా అని వారు చెప్పారు. మొత్తం జిల్లాలో 13 సబ్ స్టేషన్లు కొత్తవి మంజూరు కాగా ఆరు సబ్‌స్టేషన్లకు పనులు నడుస్తున్నాయని. నాలుగు సబ్ స్టేషన్ల పనులకు టెండర్లు పిలిచే దశలో ఉన్నాయని ఇంకా రెండు సైడ్స్ హ్యాండ్ ఓవర్ దశలో ఉన్నాయని మరొకటి న్యాయస్థానంలో కేసులో ఉందని వారు తెలిపారు. గృహ జ్యోతి కింద జిల్లాలో కేవలం 63000 మందికి మాత్రమే లబ్ది జరిగిందని మిగతా వారి పరిస్థితి ఏంటండీ మంత్రి ప్రశ్నించారు.దానికి గాను అధికారి స్పందిస్తూ ప్రజాపాలనలు దరఖాస్తుల్లో సమస్యలు కారణంగా ఆలస్యం అవుతుందని చెప్పారు. ఆస్పత్రులలో అత్యవసర సేవల కోసం వచ్చే బాధితులకు రిఫర్ చేసే సంస్కృతికి వైద్యాధికారులు స్వస్తి పలకాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు అత్యవసరంగా ఆసుపత్రులకు వచ్చే వారికి వేగంగా చికిత్స అందించాలని ఆయన అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల విషయంలో సిబ్బంది ఏ మాత్రం ఆలసత్వం ప్రదర్శించడానికి వీల్లేదని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల లో ప్రసూతి శిశు మరణాలపై ఆయన ఆరా తీశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ఉన్న విలువైన చికిత్స పరికరాలను సక్రమంగా నిర్వహణ చేసుకోవాలని నిరుపయోగంగా ఉన్న వాటిని ఉపయోగంలోకి తేవాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని రైతులకు సాగునీరు ఇవ్వడానికి అధికారులు తమకు ఉన్న పూర్తి అధికారాలను ఉపయోగించుకోవాలని మంత్రి జూపల్లి అన్నారు. కాలువల్లో జమ్ము ఉండటానికి వీల్లేదని వెంటనే డి సెల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మేగారెడ్డి మాట్లాడుతూ జిల్లాల మొత్తం 70 మినీ లిఫ్ట్ లలో మోటర్లు పనిచేయడం లేదని మా దృష్టికి వచ్చిందని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులతో శాఖల వారీగా ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, ఎంపీపీ కిచ్చారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఎంపీటీసీలకు సన్మానం

నవతెలంగాణ- పెబ్బేరు

జూలై 4 తొ పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీపీ ఆవుల శైలజ, జడ్పీటీసీ పెద్దింటి పద్మ,మండలంలోని పలు గ్రామాల ఎంపీటీసీ సభ్యులను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి లు శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్ర మంలో జడ్పీ చైర్ పర్సన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : మంత్రి



పెబ్బేరు : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ స్ఫూర్తిని పొందాలని రాష్ట్ర అబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ చూస్తూ వారి ఆశయ సాధన కొరకు స్ఫూర్తి పొందాలని ప్రజలను సూచించారు. సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించడానికి విద్య ఒక్కటే మార్గమని చెప్పారు. పేదవారు సైతం ప్రైవేట్ స్కూల్ లో పిల్లలను చదివించి లక్షల రూపాయలు దారపోస్తూ ఆర్థికంగా నష్టపోతు న్నారని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయుల్లేక నాణ్యమైన విద్య ఉండదని, అదే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు సైతం సమకూర్చిన్నందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివించి గొప్ప వారిని చేయాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని అన్నారు.అనంతరం స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ భావి తరాలకు ఎంకావాలో అవసరాలు ఉంటాయి అనేది అంబేద్కర్ ఆ రోజుల్లోనే తెలుసుకొని దానికి అనుగుణంగా రాజ్యాంగం రాశారని కొనియాడారు. సుగురు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామానికి అవసరమైన మౌళిక వసతులు, నల్లవాగు చెరువు కట్ట పనులు, ఇతర సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు జాతీయ రహదారి 44 నుండి వెంకటాపూర్ వెళ్ళే రహదారి వయా బునియాదిపూర్ హైలెవల్ వంతెనను మంత్రి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సం గంగ్వార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. రూ. 2.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ వంతెన జాతీయ రహదారి నుండి 3/8 నుండి 3/10 మధ్యలో నిర్మించారు.జాతీయ రహదారి నుండి సుగురు, వెంకటాపూరు గ్రామాలకు వెళ్లేందుకు సౌకర్యం కలిగింది.అంతకుముందు పెబ్బేరు మండల అభివృద్ధి కార్యాలయంలో 40 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, శాదిముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పెబ్బేరు ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, భాను ప్రకాశ్ రెడ్డి, వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్,కొత్త సుగురు గ్రామ సర్పంచ్ వెంకటేష్, ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానం

నవతెలంగాణ- వీపనగండ్ల

పెబ్బేర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి విచ్చేసిన సందర్భంగా వారి ఇరువురిని వనపర్తి జిల్లా కాంగ్రెస్ వికలాంగుల సంఘం విభాగం అధ్యక్షులు ఎస్, భాను కుమార్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మధు, రాముడు, హుస్సేన్, రమేష్ రంగస్వామి నరేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పట్టనట్టుగా ఎన్నాళ్ళింకా..?

- వ్యర్థాల కంపు మధ్య డబుల్ లబ్దిదారులు
- పరిష్కరించకపోతే ఆందోళనే శరణ్యం..
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం డబుల్ బెడ్రూమ్ లలో ఉంటున్న ప్రజల సమస్యలు పట్టనట్టుగా ఉండటం అధికారుల కు, పాలకులకు తగదని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ తెలిపారు. శనివారం సీపీఐ(ఎం) నాయకులతో కలిసి ఇండ్లను సందర్శించిన సందర్భంగా వసతుల తీరుపై అక్కడి ప్రజలు పలు సమస్యలను నాయకులతో వివరించారు.ఒక్కో లబ్ది దారునితో గత ప్రభుత్వ నాయకులు 75వేల రూపాయలను తీసుకొని ఇండ్ల లో వసతుల ఏర్పా టును చేయడం మరిచా రన్నారు. ఇప్పటికీ నీటి వసతి లేక కరెంటుతో సతమతంఅవుతూ,డ్రైనేజీ మొత్తం భూమి మీద పారుతుంటే వ్యర్థాల కంపుతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు. సమస్యలపై ఎందరికో చెప్పుకున్నా ఫలితం మాత్రం శూన్యమన్నారు.రోగాలతో ఆసు పత్రుల చుట్టూ తిరుగుతూ ఉన్నామన్నారు. కనీసం ఎవరూ కనికరించకుండా డబుల్ బెడ్ రూమ్లపై చిన్నచూపు చూస్తూ ఉండటం చాలా బాధకరమని అవేదన చెందు తున్నారు.పిల్లల అంగన్వాడీలలో సైతం పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు నిర్లక్ష్యం చూపుతు న్నరన్నారు. .ఇండ్లలో ఉంటున్న ప్రజల సమస్యలను అధికారులు గైకొని పరిష్కార మార్గాలను చూపాలని డిమాండ్ చేశారు.ప్రతి ఇంటి ముందు డ్రైనేజీ పారు తుంటే చూడనట్లు ఎట్ల ఉంటున్నారో కనీసం పాలకులకు అయినా,అధికారులకు అయినా తెలియదా అని విమర్శించారు. సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ(ఎం) అధ్వర్యంలో ఆందోళనలే ఖాయంగా పెట్టుకొని లబ్దిదా రులకు న్యాయం జరిగేంత వరకు పోరాడు తామని తెలిపారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి,జిల్లాకమిటి సభ్యులు మండ్ల రాజు, మండల కార్యదర్శి వెంకట్ రాములు, వెంకటేష్, చెన్నయ్య, మాసన్న, పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ పై విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ వనపర్తి రూరల్

నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు, పేపర్ లీకేజీ పై విచారణ జరిపించాలని ఎన్.టి.ఎ ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎంఆది మాట్లాడుతూ నీట్ పరీక్ష గందరగోళంపై కేంద్రం గ్రేస్ మార్కులను పొందిన వారి మార్కులు మాత్రమే రద్దుచేసి జూన్ 23న నిర్వహించి జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలపడం కాదని, అసలు పేపర్ లీకేజ్ పై విచారణ జరిపించాలని నీటి పరీక్ష లీకేజీ పై కేంద్రం స్పందించకుండా ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారు వారి స్కోర్ కార్డులు రద్దుచేసి వారికి మళ్ళీ ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు పక్కదారి పట్టించడమే నని వారన్నారు. దీనివల్ల నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఏర్పడుతుందన్నారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకు వచ్చాయన్నారు. వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దుచేసి రీ ఎగ్జామ్ పెట్టడమంటే నీట్ అవకతవకలు పక్కనపెట్టి విస్మరించడం అవుతుందని వారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రా లలో మాత్రమే నీట్ ర్యాంకులు పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని. వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వం లో విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ సాయి ,చరణ్ ,ఈశ్వర్, మహేష్ ,శ్రీలత ,మాధవి పాల్గొన్నారు,

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com



రైతు రుణమాఫీ హర్షనీయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట

రైతు రుణమాఫీ హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటు పడుతున్నారన్నారు. పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో.. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. వారి మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లు అవసరమని అయినప్పటికీ ప్రత్యేకంగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 2006లో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో రూ.13వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేసిన ఘనతను గుర్తు చేశారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ కేవలం రూ.28వేల కోట్లని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే తాము రుణమాఫీ చేశామన్నారు. ప్రధానంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులందరికీ త్వరలోనే పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గార్లపాటి శ్రీనివాసులు, మాధవరెడ్డి, అంతటి మల్లేష్, కాశన్న యాదవ్, రాంప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి'

నవతెలంగాణ-వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదల అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చి పేదల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం రేషన్ కార్డు ఉంటేనే ఆరోగ్యశ్రీ, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు నిరుపేదలకు ఇండ్లు. దరఖాస్తు చేసుకోవాలన్న రేషన్ కార్డు అవసరం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్హులందరికీ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకొని ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదని గుర్తు చేస్తూ కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు.

'పల్లె వెలుగు బస్‌ను పునరుద్ధరించాలి'

నవతెలంగాణ -వంగూరు

పల్లె వెలుగు బస్సును పునరుద్ధరించాలని లేనియెడల ఈ నెల 25న కల్వకుర్తి బస్సు డిపోను అన్ని సంఘాలను కలుపుకొని ముట్టడిస్తామని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్ హెచ్చరించారు. కల్వకుర్తి డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు వంగూరు మండలం మీదుగా ఉమ్మాపూర్, డిండి బస్సు గత రెండు నెలలుగా నడవకపోవడం వల్ల సాధారణ ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే ఉమ్మాపూర్ డిండి బస్సును పునరుద్ధరించాలన్నారు. ఈనెల 24 సోమవారం వరకు బస్సును పునరుద్ధరించకపోతే 25న బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అన్ని సంఘాలను కలుపుకొని కల్వకుర్తి బస్ డిపోను ముట్టడిస్తామన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ల పంపిణీ



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇదే పాఠశాలలో చదివి అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థి మర్యాద రుక్మా రెడ్డి, తన సోదరుడు మర్యాద కృష్ణ రెడ్డితో కలసి శనివారం స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు బాలమణి, వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల సాధించిన ప్రగతిని, విద్యార్థులు సాధించిన గురుకుల సీట్ల వివరాలను, పాఠశాలలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు అబాకస్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, చిల్డ్రన్ బ్యాంకు, గురుకుల, నవోదయ ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు, టీఎల్ఎంతో కృత్యాధార అర్థవంతమైన బోధన వివరాలను తెలిపి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, హెచ్.ఎం నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వాణిజ్య వ్యాపార యజమానులు తమ షాపులకు లైసెన్సులు తీసుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు పట్టణ ప్రజలను కోరారు. పట్టణంలో ఉన్న వ్యాపారస్తులు తమ షాపులకు లైసెన్సులు తీసుకోని వారు, ఇప్పటికైనా మున్సిప ల్ ఆఫీసులో లైసెన్సులు తీసుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని షాపుల లైసెన్సులు మున్సిపల్ సిబ్బంది చేత తనిఖీ చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి నాలుగు టీమ్లను ఏర్పాటు చేశామని, షాపుల వద్దకు వచ్చే పురపాలక సిబ్బందికి సహకరించి, షాపులకు సంబంధిం చిన లైసెన్సులు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ యాదయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, జూనియర్ అసిస్టెంట్ శివశంకర్ సిబ్బంది ఉన్నారు.

ఐఐటీ సీటు సాధించిన వెల్దండ విద్యార్థి

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని అల్లంతోట తండా గ్రామ పంచాయతీ కల్యాణ వాగు తండాకు చెందిన రాత్లావత్ ఫణిందర్ ఇటీవల వెలువడిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వారణాసి ఐఐ టీ కళాశాలలో సీటు సాధిం చారు. జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో 673 ర్యాంకుతో మొదటి పేస్‌లో సీటు సాధించారు. ఫణిందర్ నిరుపేద కుటుంబంలో పుట్టి కొడంగల్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి, న్యూ మాస్టర్ మైండ్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. పేద కుటుంబంలో పుట్టి ఐఐటీలో సీటు సాధించిన ఫణిందర్‌ను గ్రామస్తులు స్నేహితులు బంధువులు అభినందించారు.

పెద్దకొత్తపల్లిలో మిషన్ భగీరథ సర్వే

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గురువారం, శుక్రవారం, అదేవిధంగా శనివారం కూడా మిషన్ భగీరథ సర్వేను చేశారు. మండల కేంద్రంలో సిబ్బందితో సహా డీఎల్‌పీఓ శ్రీరామ్ ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ నల్లాలు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా వచ్చే తాగునీటిని వృథా చేయవద్దని, ఎప్పటి నీరు అప్పుడు వాడుకోవాలని, వచ్చిన నీటిని సద్వినియోగంచేసుకోవాలని, అదేవిధంగా వర్షాకాలం ఆరంభం అయిన దాని నీటి నిలువను ఉంచుకోరాదని, నీటి విలువ ఉన్నచో రోగాలు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని ఆయన సూచించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్, గ్రామపంచాయతీ సెక్రెటరీ నాగ శేషయ్య తదితరులు ఉన్నారు.

నేటి నుండి పాలీసెట్ ధ్రువపత్రాల పరిశీలన

- పాలీసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.విద్యా రాణి




నవతెలంగాణ-బిజినేపల్లి

తెలంగాణ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్‌లో భాగంగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు ఆదివారం నునంచి 25 వరకు ఒరిజినల్ సర్టిఫికె ట్స్ పరిశీలన నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినపల్లి మండలం పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్నామని పాలిసెట్ జిల్లా కో-ఆర్డినేటర్, పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.విద్యారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు ఈ కేంద్రాన్ని ఎంచుకున్న విద్యార్థులు తమ విద్యార్హతలు గల ఒరిజినల్ సర్టిఫికె ట్స్‌తో పాటు రెండు సెట్లు జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు పాలిసెట్ ర్యాంకు కార్డు, పాలిసెట్ హాల్ టికెట్, ఆధార్ కార్డు, పదో తరగతి లేదా సమాన విద్యార్హత క్వాలిఫైయింగ్ సర్టిఫికెట్, నాల్గవ తరగతి నుండి పదో తరగతి వరకు బోనోఫైడ్ సర్టిఫికెట్స్, టీసీ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌లను తీసుకుని స్లాట్ బుకింగ్‌లో ఇచ్చిన సమయం ప్రకారం పాలిసెట్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఆదివాసీ బాధిత మహిళకు మంత్రి పరామరామర్శ
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది
- రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మంత్రి





నవతెలంగాణ-కందనూలు

నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి తాండకు చెందిన ఆదివాసీ బాధిత మహిళను ఆయన పరామర్శించారు. ఇటువంటి ఘటన బాధాకరమన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెంచు మహిళపై జరిగిన దాష్టీకాన్ని హేయమైన ఆటవిక చర్యగా అభివర్ణించారు. నలుగురు వ్యక్తులు బాధిత మహిళలపై పాశవికంగా దాడి చేసి అమానవీయంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. నింధితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పాశవిక ఘటన జరిగిన వెంటనే స్పందించామని, జిల్లా ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులకు ఫోన్ చేసి నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రూ.2లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. వారి ముగ్గురు ఆడపిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యను అందిస్తామని చెప్పారు. కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని, వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రభుత్వం అండదండగా ఉంటుందన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : మొలచింతలపల్లి పాశవిక ఘటనలో గాయపడిన ఆదివాసి మహిళ ఈశ్వరమ్మను బీఆర్ఎస్ మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిలు జిల్లా ప్రధాన ఆస్పత్రిలో పరామర్శించారు. ఆమెకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వెంటనే లేడీ డాక్టర్ పర్యవేక్షణలో మెరుగైన వైద్య అందించాలని కలెక్టర్‌కు ఫోన్ చేసి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఒక ఆడబిడ్డపై ఇలాంటి దారుణమైన, జుగుప్సకరమైన ఘటన జరగడం చాలా బాధాకరం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళు తెరుచుకుని పనిచేయాల్సిన ప్రభుత్వం కళ్ళు మూసుకొ ని పని చేస్తుందని ఈ ఘటనతో తేటతెల్లమైందన్నారు. ఈశ్వరమ్మపై జరిగిన దాడిని చూస్తే అసలు మాటల్లో చెప్పలేని, ప్రజలకు చూపలేని రీతిలో అతి నీచంగా క్రూరమృగాల లాగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలు బతకలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. గత కొన్ని రోజులుగా జరుగుతు న్న అసాంఘిక సంఘటనలు చిన్నారులపై హత్యాచారాలు చూస్తుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి తూతూ మంత్రంగా స్పందించి, కఠినమైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో వారు చెబుతున్నట్టు ప్రజాపాలన కాదు రాక్షస పాలన నడుస్తుందని పేర్కొన్నారు. దాడి జరిగిన తర్వాత కనీసం ఆ మహిళకు మెరుగైన వైద్యం అందించడంలో వైద్యాధికారులు కూడా తీవ్ర విఫలం అయ్యారన్నారు. ప్రభుత్వం వెంటనే ఆమె కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ముగ్గురు పిల్లల చదువుకు బాధ్యత వహించాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు. ఈ దాడిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో మాట్లాడి బాధ్యులపై చర్యలు తీసుకున్నంత వరకు పార్టీ తరపున పోరాడుతామన్నారు. ఒక జిల్లా ప్రధాన ఆస్పత్రిలో కేవలం నలుగురు మాత్రమే లేడీ డాక్టర్లు ఉండడం చాలా ఘోరమన్నారు. బీఆర్ఎస్ తరపున బాధిత మహిళకు రూ.లక్ష 50వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న చెంచు మహిళా ఈశ్వరమ్మను బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ, బహుజన విద్యార్థి సమైక్య ఇండియా నాయకులు దాసు పరామర్శించాయి.

కోడేరు : కొల్లాపూర్ నియోజకవర్గంలోని మొలచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళ ఈశ్వరమ్మపై జరిగిన దాడికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కొల్లాపూర్ మండలం మొల్లచింతలపల్లి గ్రామంలో గిరిజన మహిళపై బండి శివుడు, బండి వెంకటేష్ దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమన్నారు. తక్షణమే బాదిత మహిళకు రూ.50లక్షల పరిహారం అందించి వారి పిల్లలకై రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్నత విద్య అందించాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేస్తామని హెచ్చరించారు.

పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళా ఈశ్వరమ్మపై అమానుషంగా దాడి చేసిన దోషులను సమగ్ర విచారణ చేసి కఠినంగా శిక్షించి కుటుంబానికి న్యాయం చేయాలని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బర్రెలక్క అలియాస్ శిరీష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చెంచు మహిళా ఈశ్వరమ్మను ఆమె పరామర్శించారు. ఆమెతోపాటు ఎంపీ స్వతంత్ర అభ్యర్థులుగా గీతా, గడ్డం విజయ్, శ్రీను, శ్రీకాంత్ బాధితురాలని పరామర్శించారు. అదే విధంగా మొలచింతలపల్లి గ్రామానికి చెందిన చెంచు మహిళలను చిత్రహింసలు పెట్టి అమానుషంగా దాడి చేసిన దోషులపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పూర్ణ యేసయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

అసత్పూర్ భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు ఎండీ.సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మండల పరిధిలో మొల్ల చింతలపల్లి శివారులో అసత్పూర్ భూములు పేదలు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 40 ఏండ్ల నుంచి రాజాగారి అసత్పూర్ భూములు పేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజలు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గతంలో అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారు. కాబట్టి తక్షణమే పట్టాలిచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అమలు చేయని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ, మండల నాయకులు బి.బాలపేరు, కిరణ్ కుమార్, లలిత, ముంతాజ్ అలీ, తారాసింగ్, సురేందర్, బత్తిని రాజు, సత్యం, రాముడు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ- వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం వీఓఏల సమస్యల ను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో సంఘం అధ్యక్షుడు జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సంవత్సరాల తరబడి మహిళా సంఘాల సభ్యులకు సేవలు అందిస్తున్న కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 44 రోజులు సమ్మె చేసిన సందర్భంగా ఒక వెయ్యి రూపాయలు పెంచి చేతులు దులుపుకుందన్నారు. సమ్మె చేస్తున్న సందర్భంగా సమ్మె శిబిరం వద్దకు కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇంత తక్కువ వేతనాలని ఆశ్చర్యపోయారు. ప్రభుత్వం ఏర్పడి 6నెలలు కలిసినప్పటికీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్న పరిష్కా రానికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనీస వేతనం రూ.26వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, టీఏడీఏ సౌకర్యాలు కల్పించాలని, ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. మిషన్ భగీరథ పనులను అప్పచెప్పకూ డదని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల ప్రధాన కార్యదర్శి బండపల్లి రామస్వామి, మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహా య కార్యదర్శి సువర్ణ, కోశాధికారి రాఘవేందర్, కమిటీ సభ్యులు బాలస్వామి, గంగా, రవికిరణ్, విమలమ్మ, రజిత, వీఓఏలు పాల్గొన్నారు.

కేసులు సత్వరం పరిష్కరించాలి

- హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ యం.జి.ప్రియదర్శని

నవతెలంగాణ-కందనూలు

కేసుల సత్వర పరిష్కారానికి న్యాయమూర్తులు చొరవ చూపాలని హైకోర్టు న్యాయమూర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ యం.జి. ప్రియదర్శిని అన్నారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా నియామకమైన తర్వాత ఆమె మొదటిసారి, హైకోర్టు న్యాయమూర్తి టీ.మాధవి దేవితో కలిసి శనివారం నాగర్‌కర్నూల్ కోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు, కలెక్టర్ బడావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌లు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు ఇరువురు న్యాయమూర్తులు కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా కోర్టు హాల్‌లో జిల్లా జ్యుడీషరీ హాల్, డిజిటల్ గ్రంథాలయం, మహిళా బార్ అసోసియేషన్ ఛాంబర్, వీడియో కాన్ఫరెన్స్ చాంబర్, జిల్లా కోర్టు ప్రాంగణంలో క్యాంటీన్‌ను వారు ప్రారంభించారు. తర్వాత జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయమూర్తులతో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం తదితర అంశాలపై సమావేశమయ్యారు. కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఆయా కోర్టుల్లో ఉన్న సమస్యలపై ఆమె జిల్లా కోర్టుల న్యాయమూర్తులతో సమీక్షించారు. హైకోర్టు జిల్లా జడ్జి యం.జి.ప్రియదర్శిని మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో వివిధ ప్రారంభోత్సవాలు చేయడం ఆనందాన్ని కలిగించిందని, జిల్లాలో 14 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో రాజీ అవ్వదగ్గ కేసులను నేషనల్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. రాజీ అవ్వదగ్గ కేసులైనటువంటి సివిల్, మోటార్ వెహికల్స్, భార్యాభర్తల కేసులు, భాగ పరిష్కారాల కేసులు, తదితర కేసులు అన్నీ కూడా ఇరుపక్షాలు రాజీ కుదరడం ద్వారా ఇద్దరు గెలిచినవారు అవుతారని లేదంటే దీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తుందని వచ్చిన తీర్పు కూడా మనకు సంతోషాన్ని ఇవ్వలేదని, కావున రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా జడ్జి జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అధికారులను కేటాయించాలని, హైకోర్టు జడ్జ్, అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ యం.జి.ప్రియదర్శిని దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం జిల్లా జడ్జ్ న్యాయవాదులు శాలువ మోమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిస్టిక్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ మెంబర్ హనుమంత్ రెడ్డి, న్యాయవాదులు, పోలీసు అధికారులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు గనుల బహిరంగ వేలాన్ని వెంటనే నిలిపివేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవ తెలంగాణ-కందనూలు

బొగ్గు గనుల బహిరంగ వేలాన్ని వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం బొగ్గు గనుల బహిరంగ వేలాన్ని వెంటనే నిలిపివేయాలని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి కేంద్రంలో అధికారం లేకపోయినా ఇతర పార్టీల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ప్రైవేటీకరణకు తెర లేపిందని అందులో భాగంగానే తెలంగాణలో ఉన్న 61 బొగ్గు గనులను ప్రైవేటీకరించడానికి బహిరంగ వేలం ద్వారా బడా కార్పొరేట్లకు అప్పగించడాన్ని తెరలేపిందన్నారు. ఇందులో భాగంగా శ్రావణపల్లి కోల్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కేంద్ర మంత్రిగా బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి వచ్చి రాగానే సింగరేణి బొగ్గు గనులను వేలం ద్వారా బడా కార్పొరేట్‌లు అయినా అదానీ, అంబానీలకు కేటాయించాలని చూడడం దుర్మార్గమైన చర్యని, దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ యొక్క వేలంలో పాలుపంచుకునే విధంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. సింగరేణి సంస్థలలో 40వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 26వేల కాంట్రాక్టు కార్మికులు ఏడాదికి రూ.35వేల కోట్లు ఆదాయాన్ని సృష్టించే బొగ్గు గనులను బహిరంగ వేలంద్వారా కార్పొరేట్ల జేబులు నింపడమేనన్నారు. గతంలో అరబిందో ప్రతిమ కంపెనీ సంస్థలకు కేటాయించిన బొగ్గు బ్లాక్లను వెనక్కి తీసుకొని వాటిని సింగరేణికి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బొగ్గు గనుల బహిరంగ వేలం వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, శివశంకర్, కురుమయ్య, వెంకటయ్య, రామస్వామి, బాలస్వామి, మషన్న, కృష్ణయ్య, బార్సవులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ టాపర్స్‌కు ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ-కందనూలు

గత విద్యా సంవత్సరం 2023-24 మొదటి సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ మార్కులతో ఉత్తీర్ణులైన జనరల్, ఒకేషనల్ ఉర్దూ మీడియం గ్రూపు విద్యార్థులకు శనివారం రిలయన్స్ ట్రెండ్స్ వారి సౌజన్యంతో ప్రతిభా పురస్కారాలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.అనసూయ అందజేశారు. రిలయన్స్ ట్రెండ్స్ చీఫ్ అసోసియేట్ మహ్మద్ బషీర్, డిపార్ట్‌మెంట్ మేనేజర్ కృతిరాజ్ నేతృత్వంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. రిలయన్స్ ట్రెండ్స్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులు చదువులో రాణించి ఆర్థికంగా వెనుకబడిన వారికి నగదు ప్రోత్సాహకాలను కూడా ఇస్తామని వెల్లడించారు. కళాశాల అభివృద్ధి, అధ్యాపకుల కృషిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ బగవేణి నరసింహులు, రవిప్రకాష్, రవీందర్ రెడ్డి, యూనస్, సత్యం, హరిత, శిరీష, తస్కీన్, హిస్నా, ఖుర్షీద్ బేగం, రాజయ్య అరుంధతి, ప్రసన్నలక్ష్మి, పరమేశ్వరి, రాణి, గఫూర్ సిద్ధిఖీ, కిరణ్, బోధనేతర సిబ్బంది జూలరీ ప్రవీణ్ కుమార్, మంజుల, కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..

నవ తెలంగాణ-వెల్దండ

మండల కేంద్రానికి చెందిన మెకానిక్ పాండు కుటుంబాన్ని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ శనివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ధ్యాప వెంకటయ్య అన్యపు రామస్వామి, మెరుగు విష్ణు, గుద్దటి కిష్టాలు, వేముల వెంకటేష్, ఎండి అమీద్, తిరుపతి రెడ్డి, కొండిగారి శ్రీను, తుంగ శ్రీను, మట్ట రవి, మెరుగు రాజు, దేవేందర్, జంగిలి కొండలు, ఈదులపల్లి ఆనంద్, బాధపెల్లి రామకృష్ణ, బొక్కల చంద్రశేఖర్, ఉడుత పరమేష్, డేవిడ్, భయ్యా సాయి, ఎండి.సమీర్, పుట్ట శివ, మట్ట భరత్‌గౌడ్, మట్ట మల్లేష్, గడుసు రాజేష్, గంగాపురం శేఖర్ పాల్గొన్నారు.

భార్య చేతిలో భర్త హతం.. కేసు నమోదు

నవతెలంగాణ-తెలకపల్లి



భార్య చేతిలో భర్త మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన బెల్లె శ్రీను(48) మద్యానికి బానిసగామారి నిత్యం భార్యతో గొడవ పడుతూ ఇబ్బందులకు గురి చేసేవాడని శుక్రవారం రాత్రి మద్యం తాగొచ్చి భార్యతో ఘర్షణ పడగా అతని భార్య బెల్లె రాములమ్మ ఘర్షణలో మృతుని తలపై రోకలిబండతో కొట్టగా మృతుని తలకు బలమైన రక్త గాయమై మరణించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు శివ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వీక్ ఆఫ్ తెలంగాణ అవార్డు గ్రహీత డాక్టర్ శ్యాంప్రసాద్

నవతెలంగాణ-కొల్లాపూర్

హైదరాబాదులో వీక్ అఫ్ తెలంగాణ-2024 అవార్డు ది బెస్ట్ ఇంప్లాంటలజిస్ట్ 2024 అవార్డు అందుకున్న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ సెలెక్ట్ అయ్యారు. హైకోర్టు ఆఫ్ తెలంగాణ చీఫ్ జస్టిస్ చంద్రకుమార్‌చే శ్రీరాములు విశ్వవిద్యాలయంలో నాంపల్లి హైదరాబాదులో సత్కరించారు. ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని తెనుగుల్ల సాంప్రదాయ మత్స్యకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జలకం మద్దిలేటి, ప్రజలు కోరారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు



తెలకపల్లి : యువతి అదృశంపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కృష్ణవేణి (21) ఈనెల 18న తెల్లవారుజామున ఇంట్లో ఎవరికీ తెలియకుండా వెళ్లిపోయిందని తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో యువతి తల్లి పానుగంటి రాములమ్మ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రతి పిర్యాదు పట్ల స్పందిస్తాం : ఎస్పీ

- ప్రజలకు 24 గంటలు అందుబాటులో పోలీస్
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- దొంగతనాల నిరోధానికి పూర్తిస్థాయిలో నిఘా



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని ఎస్పీ తోట శ్రీనివాస రావు అన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహిం చేది లేదని, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలు రక్షణ కోసం, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని, అలగే దొంగతనాల నిరోధానికి మరిన్ని సీసీ కెమేరాలు ఏర్పాటు చేయించడంతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. చెడు పనులను ఎవరు ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదన్నారు. మీడియా సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న దివ్యాంగుల జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు

నవ తెలంగాణ- జోగులాంబ గద్వాల

పురపాలక సంఘం పరిధిలోని 18వ వార్డు పాత హౌసింగ్ బోర్డు పార్క్ ఎదురుగా సాయి ఫ్లేస్ స్కూల్ దగ్గర గత ఆరు నెలలుగా ఇక్కడ ఉన్న కల్వర్టు పడిపోయింది. విషయంపై అక్కడున్న కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో కాలనీవాసుల సహాయ సహకారాలతో దివ్యాంగుల జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు బాబు చంటి తన సొంత ఖర్చులతో ఈ కల్వర్టు మరమ్మత్తు పనులు చేయించారు. 18వ, వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే ముందు ముందు కాలనీవాసుల సహాయ సహకారాలతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు తాను ముందు ఉంటానని దివ్యాంగుల జిల్లా సేవా సంఘం అధ్యక్షుడు చంటిబాబు తెలిపారు.

రాజారెడ్డికి పరామర్శ

నవతెలంగాణ- ధరూర్

ధరూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అని తెలుసుకొని జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

క్రీడ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ- మాగనూర్

ఈనెల 21న మక్తల్ మినీ స్టేడియం గ్రౌంగ్‌లో నిర్వహించిన మక్తల్ నియోజకవర్గస్థాయి 4 వ, తరగతిలో ప్రవేశం కొరకు, క్రీడా పాఠశాల ఎంపికలో మాగనూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు యశ్వంత్ గౌడ్, తిరుమలేష్ పాల్గొని 9 క్రీడ అంశాలలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, యశ్వంత్ గౌడ్ ద్వితీయ స్థానం, తిరుమలేష్ తృతీయ స్థానం పొంది, జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు, ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయిని కోచ్ బి.దీప శనివారం తెలిపారు. జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 29న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు 9 క్రీడ అంశాలలో మెరుగైన శిక్షణ ఇస్తానని తెలిపారు. జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన విద్యార్థులు యశ్వంత్ గౌడ్, తిరుమలేష్‌లను అందుకు కృషి చేసిన బి.దీపను పాఠశాల హెచ్ఎం స్వప్న, ఎంఈఓ వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

అధిక పేజీలు అరికట్టండి : పీడీఎస్‌యూ

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులను అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చాంద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శనివారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రైవేటు స్కూళ్లను ఆశ్రయిస్తున్న తల్లిదండ్రులు ఆశను క్యాష్చేసుకొని ప్రవేట్, కార్పొరేట్ స్కూళ్లు అంతకంతకు ఫీజులు పెంచుతున్నారు. అధికారులు మాత్రం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రతీ ఏట నిబంధనల ప్రకారం పది శాతం మేర ఫీజులు పెంచాల్సి ఉన్నా ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు మాత్రం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. నర్సరీ నుంచి హైస్కూల్ వరకు వేల రూపాయల ఫీజుతో పాటు రిజిస్ట్రేషన్, అడ్మిషన్ ఫీజుల పేరిట అదనంగా దండుకుంటున్నారు. వీటితో పాటు మిక్స్ ట్రాన్స్ పోర్ట్, డ్రెస్ల పేరిట అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లాలో 200 ప్రైవేటు స్కూళ్లు ఉండగా జిల్లా కేంద్రంలో 40 వరకు ఉన్నాయి. ప్రైవేటు స్కూళ్లతో పాటు డజను కార్పొరేట్ స్కూళ్లు జిల్లా కేంద్రంలో ఇష్టారీతిగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. నర్సరీ స్టూడెంట్‌కు ఏటా దాదాపు 50 వేలు, హై స్కూల్ స్టూడెంట్‌కు లక్ష రూపాయలకు పైగా ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితులు కల్పించారు. ప్రైవేటు స్కూళ్లలో ప్రభుత్వం విధించిన నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి మన్యం, సురేందర్ గౌడ్, తిరుమలేష్, రాజు కుమార్, అకేపోగు రాజు, రాజేష్, చోటు, రవి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నూతన కార్యవర్గం ఎన్నిక...

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా హలీం పాషా, ఉపాధ్యక్షుడుగా బీమేష్, కార్యదర్శిగా శివకుమార్, సహాయ కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా అలీ, కమిటీ నాయకులుగా శ్రావణి, పూజిత, వెన్నెల, మౌనిక ఏకగ్రీవంగా ఏనుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని వెంటనే అమలు చెయ్యాలి. ప్రతి గ్రామానికి విద్యార్థులకు సౌకర్యంగా బస్సులు వెంటనే నడపాలి. ప్రతి మండలానికి 4 కేజీబీవీ చొప్పున ఏర్పాటు చేయాలి. కార్యక్రమములో పీఎల్‌వై ఆంజనేయులు, పీడీఎస్‌యూ కాకతీయ యూనివర్సిటీ నాయకుడు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణం సింధూర హోటల్ రూమ్ నెంబర్ 210లో చాకలి సురేష్ (36) హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం షాద్‌నగర్‌లో పని ఉందని చెప్పి హైదరాబాదు నుండి బయలుదేరి వచ్చాడు. మరుసటి రోజు భార్య వినోధాల మంజుష ఫోన్ చేయగా మరుసటి రోజు వస్తానని చెప్పాడు. శుక్రవారం ఉదయం భార్య ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. సురేష్ జడ్చర్ల పట్టణంలోని సింధూర హోటల్‌లో అద్దెకు రూమ్ తీసుకునీ క్రిమిసంహారక మందు తాగి చనిపోయాడని అతని స్నేహితుల ద్వారా భార్య వినోధాల మంజుషకు తెలిసింది. విషయం తెలుసుకున్న భార్య వచ్చి చూడగా సురేష్ చనిపోయి ఉన్నాడు. సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలో ఉంచారు. సురేష్‌కు మూడేళ్ల ఆడపిల్ల ఉంది. భార్య వినోధాల మంజుష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై శివానంద్ దర్యాప్తు చేస్తున్నారు.

మానని గాయాలకు స్మార్ట్ బ్యాండేజ్

వనపర్తి రూరల్ : కాళ్లకు చేతులకు దెబ్బలు తగిలి దీర్ఘకాలికంగా మానని గాయాలు ఉండడం వలన ఇన్ఫెక్షన్లు సోకి కాళ్ళను, చేతులను తీసేస్తుంటారు. ఇలాంటివి జరగకుండా ఉండేలా తిప్పడంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గోరంట్ల నిఖిల్ కుమార్ స్మార్ట్ బ్యాండేజ్‌ను రూపొందించారు. దీనిని దీర్ఘకాలికంగా ఉన్న పుండ్లకు కడితే పుండ్లు చీము బ్యాక్టీరియా ఉష్ణోగ్రతను గుర్తించి వైద్యునికి మొబైల్ సమాచారం వెళుతుందని, దాన్ని వైద్యుడు పరిశీలించి గాయాన్ని తొందరగా మానేళ్ళ కాళ్లు, చేతులు తీసేయకుండా మెరుగైన వైద్యం జరిపించవచ్చున్నారు. ఇది షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని పలువురు అంటున్నారు. ఈ విధంగా చేసినందుకు ఆ విద్యార్థికి ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్‌లో భాగంగా ఈ డివైస్ చేసిన ఈ విద్యార్థికి రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందని శనివారం వనపర్తి కలెక్టరేట్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మెగా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్స్ మహానంది, యుగంధర్, సుబ్బలక్ష్మి ఆత్మకూరు మండల విద్యాధికారి భాస్కర్ సింగ్‌లు ఆ విద్యార్థికి ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచర్‌కి అరవింద్ ఎస్సే భౌతిక శాస్త్రం, ప్రధాన ఉపాధ్యాయులు బి.రాజేంద్రప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించి వారికి మెమొంటోను అందజేశారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



నవ తెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాఘవేందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. దగ్గు, జ్వరము, జలుబు, విరేచనాలు సోకే అవకాశాలు ఉన్నాయని కాబట్టి ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు, సగరి, ఎస్ఓయు అశోక్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

నవతెలంగాణ- నారాయణపేట

నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టులో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్‌లో సెప్టెంబర్ 14న జరగబోయే 3వ జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ జూన్ 8న జరిగిన లోక్ అదాలత్‌లో నిర్దేశించిన కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించబడునని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందన్నారు. సెప్టెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లోనూ ఎక్కువ కేసులను





పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడాలన్నారు. రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో కేసులను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఇంతకు ముందు నిర్వహించిన లోక్ అదాలత్‌లో జిల్లాలోని మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల్, వనపర్తి జిల్లాల కంటే ఎక్కువ కేసులను పరిష్కరించి మన జిల్లానే ముందు వరుసలో ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సెప్టెంబర్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో కూడా మిగతా జిల్లాల కంటే ఎక్కువ కేసులను పరిష్కరించే విధంగా పోలీసు అధికారులు ఇప్పటి నుంచే ప్రతి రోజు రెండు, మూడు కేసులను పరిష్కరింప చేసేందుకు ముందస్తు ప్రణాళికతో తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కంపోండబుల్, సైబర్ క్రైమ్స్, హిట్ అండ్ రన్ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వచ్చే లోక్ అదాలత్‌లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయణపేట టౌన్, రూరల్, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ఎక్సైజ్ నారాయణపేట, కోస్గి, మరికల్, ధన్వాడ, మక్తల్, కృష్ణ, ఇతర స్టేషన్లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఎక్సైజ్ శాఖలో ఏమైనా పెండింగ్ కేసులు ఉంటే క్లియర్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 శాతం వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఇంతకు ముందు జరిగిన లోక్ అదాలత్‌లో తమ పోలీసు శాఖ అధికారులు కేసుల పరిష్కారానికి కృషి చేశారని వచ్చే లోక్ అదాలత్ లోనూ కేసుల లక్ష్యాన్ని నెరవేర్చేలా తాను పోలీసు అధికారులందరికీ తగిన సూచనలు చేస్తానని పేర్కొన్నారు. గత లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన జిల్లా న్యాయ మూర్తులందరికీ ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్ జి.శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, జకీయా సుల్తానా, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆకుల బాలప్ప, సురేష్ కుమార్, విజయ భాస్కర్, జిల్లాకు చెందిన సీఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చారిత్రక నిర్ణయం

నవతెలంగాణ -నారాయణపేట

ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చారిత్రక నిర్ణయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశమై రాష్ట్ర చరిత్రలో ఏక కాలంలో రూ.2లక్షల రైతు రుణ మాఫీకి నిర్ణయం తీసుకోవడం చారిత్రక నిర్ణయమన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని 2022 డిసెంబర్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండి.గౌస్, మండల పార్టీ అధ్యక్షుడు శివారెడ్డి, సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్, సరాఫ్ నాగరాజు, పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, కార్మిక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోయ శరణప్ప, మాజీ కౌన్సిలర్లు బోయ రమేష్, ఆలేనూర్ వినోద్, మారుతీ, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, వెంకటప్ప, బసిరెడ్డి పాల్గొన్నారు.



మక్తల్ : హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీ కాంగ్రెస్ శాసన సభాపక్ష కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేసిన రైతులకు రూ.2లక్షల ఏకకాల రుణ మాఫీ చేస్తామని చెప్పి నేడు అట్టి వాగ్దానాన్ని నెరవేర్చే కోణంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం రూ.2లక్షల ఏకకాల రుణ మాఫీసుమారు (రూ.31వేల కోట్లు)కి మంత్రి వర్గం ఆమోదం తెలిపి నందుకు తెలంగాణ రైతుల పక్షాన, అందరి ఎమ్మెల్యేల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి, మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో బి .గణేష్ కుమార్ ,కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ. రవికుమార్, అబ్దుల్ రెహమాన్ ,గోలపల్లి నారాయణ ,బోయ వెంకటేష్ ,కున్ని నాగేందర్, పంచలింగాల నాగేష్, అసముద్దీన్, శేఖర్ రెడ్డి, భీమేష్ నాయకులు పాల్గొన్నారు.

క్రిష్ణా : కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే మాట తప్పక నెరవేరుస్తుందని, ఇచ్చిన వాగ్దానాలను, హామీలను తప్పక నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ అని క్రిష్ణా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజప్ప గౌడ, పల్లె సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు అందరూ స్వీట్ లను పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, శంకర్ గౌడ, ఆషిఫ్ ఖాన్, ఆంజనేయులు, మల్లికార్జున్, బస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్వ : రైతు రుణ మాఫీ పై మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు చేశారు. నర్వ మండల కేంద్రం లోని సీనియర్ నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి నివాసం లో మండల రైతుల తో సమావేశం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బాణాసంచి పేల్చి సీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బిసం చెన్నయ్య సాగర్, సీనియర్ నాయకులు యరవీందర్ రెడ్డి,నర్వ టౌన్ అధ్యక్షులు వి వెంకటేశ్వర రెడ్డి, ఆటో అయ్యప్ప రెడ్డి,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్ యాదవ్,ఎం నారాయణ రెడ్డి, మహేష్ ,బీసం రవికుమార్,సంజీవరెడ్డి, సుదర్శన్ గౌడ్, ఆర్ శివంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ- ధరూర్

రాయచూరు పట్టణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రాయచూరు పట్టణ మున్నూరుకాపు ఆధ్వర్యంలో నిర్వహించిన ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాజ్యసభ సభ్యుడు, ఎంపీ హాజరయ్యారు. ఎమ్మెల్యే రాయచూరు మున్నూరు కాపు నాయకులు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ఘనంగా స్వాగతం పలికారు. ఎద్దులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. రాయచూరు మున్నూరు కాపు సంఘం నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి, జి.వేణుగోపాల, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్ మురళి, కె.టి.దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, ప్రభాకర్ గౌడ్, శ్రీరాములు, కేశవ్ రెడ్డి, చంద్రశేఖర్, కురుమన్న, రాయచూర్‌లో మున్నూరు కాపు సంఘం నాయకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణ మరియు మండల పరిధిలో శనివారం ఏరువాక పౌర్ణమి ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎద్దులను శుభ్రం పరిచి, రంగురంగులతో సుందరంగా అలంకరించడం జరిగింది. ఏరువాక పౌర్ణమి రోజు ప్రథమంగా పొలాన్ని దున్నడం వల్ల శుభ ఫలితాలు జరుగుతాయని రైతుల విశ్వాసం, అందుకుగాను గ్రామాలలో రైతులకు ఎద్దుల బండ్లు కట్టి, గిరక పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామంలో తాడు తెన్పడం పోటీలలో ప్రథమ బహుమతి పొందిన కురువ పీతాంబరంకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి శంకర్, రెండు తులాల వెండి ఉంగరాన్ని బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత : ఏరువాక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని శనివారం అమరచింత మండలంలోని రైతులు, ప్రజలు ఆనంద ఉత్సవాలతో పండుగను జరుపుకున్నారు. రైతులు కాడెద్దులకు రంగులు పూసి అలంకరించి, తీపి పదార్థాలతో వంట కాలనీ చేసి దేవుళ్లకు ప్రత్యేకంగా నైవేద్యంను సమర్పించుకుని పూజలను చేశారు. రైతులు అమరచింత, మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎద్దుల బండ్లతో ఊరేగింపు చేస్తూ ఆనందోత్సవాలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అమరచింత పట్టణంలోని దశమి కట్ట దగ్గర ఆరోజు సాయంత్రం 6 గంటలకు ఎద్దులతో రైతులు ఏరువాక తాడు ఉత్సవాన్ని జరిపారు. ఏరువాక తాడు ఉత్సవాన్ని పురపాలక చైర్ పర్సన్ వి.మంగమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఏరువాక తాడు ఉత్సవాన్ని ప్రజలు ఆనంద ఉత్సవాలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు నాగభూషణం గౌడ్, హర్ష వెంకటేష్, మేరవరాజు, భాస్కర్, రైతులు వెంకటన్న, శ్రీనివాసులు, నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో శనివారం ఏరువాక పౌర్ణమి వేడుకలను ఆ గ్రామరైతులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ బస్టాండ్ సమీపంలో నాయకులు ఎద్దుల పోటీలను ప్రారంభించారు. మొదటి విజేతగా ఉద్దోత్తుల శివకుమార్ తండ్రి గోపాల్ నిలిచారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్య దర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి.ఖాజామెనద్దిన్ మొదటి విజేతగా నిలిచిన శివకుమార్ ఎద్దులకు గ్రామస్తుల అధ్వర్యంలో గజ్జల, గంటల తాడును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, నాయకులు, యువకులు, ప్రజలు, పాల్గొన్నారు.

8.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవ తెలంగాణ-నారాయణపేట

మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఏం.కేశవులు అనే వ్యక్తికి చెందిన సెట్టర్ షాప్‌లో 8.60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ పోర్స్, రూరల్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డీటీ పంచనామా అనంతరం ఎం.కేశవులుపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ తెలిపారు.





- 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత..

మక్తల్ : మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో టౌన్‌కు చెందిన ఎరుకలి పెద్ద హనుమంత్ తన పొలం వద్ద 10 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ పోర్స్, మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి డీటీ పంచనామా అనంతరం ఎ.పెద్ద హన్మంతుపై కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాడుదాం..!

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్

నవ తెలంగాణ-మక్తల్

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మక్తల్ కమిటీ 2వ మహాసభ ఏఆర్ఎం మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. యూనియన్ ఉపాధ్యక్షులు కొలిమి రాములు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్, వక్తలుగా ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో 80 కోట్ల మంది దారిద్ర రేఖకు దిగువన మగ్గిపోతున్నారన్నారు. భారతదేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని బడా కార్పొరేట్ దారులకు కట్టు బానిసలుగా మార్చేటటువంటి నాలుగు లేబర్ కోడ్లలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది. కార్మికుల వేతనాలు రోజురోజుకి దిగజారి పోతున్నాయన్నారు. కార్మిక వర్గం యొక్క కొనుగోలు శక్తి క్షీణించడం వల్ల దేశం ఆర్థిక పురోగతి మందగించిందన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ బిల్లు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు వాటాలు అమ్మడం ప్రైవేట్ పరాం చేయడం ఆపాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం శాఖలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేయాలనే డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమును ప్రవేశపెట్టాలి అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఐకెపి, ఫీల్డ్ అసిస్టెంట్, కస్తూర్బా, ఎన్నారై స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనం చెల్లించాలన్నారు. వారిని ప్రభుత్వం ఉద్యోగులగా గుర్తించాలని అదేవిధంగా ధరల పెరుగుదలను అరికట్టాలని ఆహార వస్తువులు, నిత్యవసర వస్తువులపై జీఎస్‌టీని ఉపసంహరించుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్, కిరోసిని, వంట గ్యాస్ పై కేంద్రం ఎక్సైంజ్ కానీ తగ్గించాలన్నారు. కార్యక్రమంలో గంగన్న,రవి,బండారి బాలు,జి కృష్ణయ్య, మహేశ్వరమ్మ, శంకరమ్మ, సుజాత, ఆకాశ్, హన్మంతు, రామలింగం, వెంకటేష్, డి.నర్సింలు, బండారి మల్లేష్, మారుతి, మారెప్ప జగ్గలి బాబు, జగ్గలి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

25న జాబ్ మేళా

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రభుత్వ ఐటీఐ గద్వాల్, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్, జోగులాంబ గద్వాల జిల్లా నందు ఐటీసీ లిమిటెడ్, మనోహరాబాద్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 25న జాబ్ మేళా నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, ఒకేషనల్ కోర్సులు పాసైన 18 నుండి 28ఏండ్ల వయసు గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్ తీసుకొని ఈనెల 25న ఉదయం 10గంటలకు గవర్నమెంట్ ఐటీఐ గద్వాల్ నందు హాజరు కాగలరని జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9110523925, 8341441763 నంబర్లకు సంప్రదించాలన్నారు.

హరితహారం పనులను పర్యవేక్షన



నవ తెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్, మొగ్దుంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు పక్కన జరిగే హరిత హారం పనులను ఎంపీడీవో ధనంజయ గౌడ్, ఈజీఎస్ ఏపీవో సత్యప్రకాష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రహదారి పక్కన ప్లాంటేషన్‌కు మొక్కలు పెట్టిన వెంటనే వాచర్లను నియమించాలని సూచించారు. పనులను సక్రమంగా పనిచేయించి మొక్కలను సంరక్షించాలని వారు సూచించారు.

'విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి'

నవ తెలంగాణ-మక్తల్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 8నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు తెలంగాణలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడంలో ప్రభుత్వం యొక్క అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎక్సైజ్ శాఖపై ఉన్న ప్రేమ విద్యాశాఖపై ఎందుకు లేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడే విధంగా ఉంది. ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విద్యాశాఖకు మంత్రిని కేటాయించలేక పోయిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విద్యార్థులకు మేధావులకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యా వాలంటరీ వాలంటరీలను కూడా వెంటనే నియమించాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు నిర్వహించి ఫలితాలు వచ్చేసరికి పూర్తిగా ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు న్యాయం జరగాలంటే ఏకోపాధ్యాయ పాఠశాలలో బోధన కుంటుపడే విధంగా ఉందన్నారు. రాష్ట్రంలో వెంటనే విద్యా వాలంటరీ వ్యవస్థను పునరుద్ధరించి వారికి రూ.25 వేల జీతం ఇచ్చి వారిని విధుల్లోకి తీసుకోవాలని రామలింగం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

ఊట్కూర్ : మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇంత వరకు ప్రభుత్వం పుస్తకాలు, యూనిఫర్మ్ పంపిని చేసేది కాని గత సంవత్సరం నుండి పేద విద్యార్థులకు ప్రయోజనం కల్పించడమే ప్రధన ఉదేశ్యంగా పేద విద్యార్థులు నోట్ పుస్తకలు కొనుకోవడం భారం కారాదూ అనే ఉదేశ్యంతో నోట్ బుక్స్ పంపిని చేయడం జరుగుతుందని ప్రతి విద్యార్థి కూడా ఉపాధ్యాయులు ఇచ్చిన ఇంటి పనిని సక్రమంగా ఎప్పటికప్పుడు ఇందులో చేసి వీటికి సర్తకత తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి,ఉపాధ్యాయులు పద్మా సునీత, సుజాత, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చీరలు, పండ్లు పంపిణీ..

నవ తెలంగాణ-మక్తల్

మండల ఆర్యవైశ్య సంఘం మాజీ కార్యదర్శి మేడిశెట్టి హరికృష్ణ కుమారుడు విశ్వలోచన్ పుట్టినరోజు సందర్భంగా రేడియంట్ హైస్కూల్ నందు చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, చాకలేట్లు పంచారు, అలాగే స్థానిక పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర జీవనోపాధి కోసం రోజు ఆలయం దగ్గర కూర్చునే బీద మహిళలకు చీరలు, పులిహోర ప్యాకేట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేడియంట్ హై స్కూల్ ఉపాధ్యాయు లు, ప్రిన్సిపాల్ బాలరాజ్ రెడ్డి, మేడిశెట్టి జయలక్ష్మి, త్రివేణి, మహేశ్వరి, ప్రసన్న, జ్యోతి, హేమ, అభిజ్ఞ, వంశీఖ, శ్రావ్య, నిక్షిత్, ఆనంద నిలయం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.